సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,27 జనవరి 2024


## కలెక్టరేట్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**– జాతీయ జెండాను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ ఆవరణలోని వంద అడుగుల జాతీయ జెండాను జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ.. వివిధ శాఖల అధికారులతో మీట నొక్కి ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మన అందరికీ అందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా నిర్వర్తించాలని ఆమె తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో జేసీ ఇలక్కియ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు చాక్లెట్స్ పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి రెవిన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, సీపీవో పీ.త్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డీఎం డీ.పుష్పమణి, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు, డీఎస్వో బీ.వీ.రాజు, వికాస పీడీ కె.లచ్చారావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి భాగస్వామ్యంతో ముందడుగేద్దాం







**– జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా పిలుపు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ స్పూర్తితో ప్రజలందరి సమిష్టి భాగస్వామ్యంతో జిల్లాను అభివృద్ధి, సంక్షేమ పధంలో మరింత మునుముందుకు నడిపిద్దామని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా స్థాయి 75వ భారతగణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ముఖ్య అతిధిగా హాజరై సాంప్రదాయ పోలీస్ కవాతును తిలకించి, జాతీయ జెండాను ఎగురవేసి, వందనం చేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌సతీష్‌కుమార్,జాయింట్‌కలెక్టర్ ఎస్.ఇలక్కియ విశిష్య అతిధులుగా హాజరైయ్యారు. వేడుకలలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లా వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. జిల్లాలో వైఎస్ఆర్ రైతు భరోసా, పియం కిసాన్ పధకాల ద్వారా ఇప్పటి వరకూ లక్షా 80 వేల 434 మంది రైతులకు 219 కోట్ల రూపాయల పెట్టుబడి సహాయం అందించామని తెలిపారు. 56,267 మంది కౌలురైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు జారీ చేసి, 32,698 మంది రైతులకు 114 కోట్లు పంట రుణాలు అందించామన్నారు. ఈ సంవత్సరం వేట నిషేధ కాలంలో ఉపాధి కోల్పోయిన 24,147 మంది మెరైన్ మత్స్యకారులకు 24 కోట్ల 15 లక్షలు ఆర్థిక సహాయం పంపిణీ చేశామన్నారు. అమీనాబాద్ వద్ద 360 కోట్లు నిధులతో చేపట్టిన పిష్షింగ్ హార్బర్ నిర్మాణ పనులు 60 శాతం మేరకు పూర్తయ్యాయని తెలిపారు. ఓఎన్జిసీ కార్యకలాపాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 7,050 మంది మత్స్యకారులకు 48 కోట్ల 65 లక్షలు నాల్గవ విడత పరిహారం అందించమన్నారు. సంక్షేమ రంగంలో జగనన్న చేదోడు, కాపు నేస్తం, ఈబిసి నేస్తం పధకాల ద్వారా ఈ యేడాది 69 వేల 86 మంది లబ్దిదారులకు 97కోట్ల 35 లక్షలు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఆరోగ్యశ్రీ పధకం క్రింద ఉచిత వైద్య సహాయ పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలకు పెంచిందదని, ఈ పధకం క్రింద 3 లక్షల 75 వేల మందికి ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయగా, 25,823 మంది పేదలు 62 కోట్ల 61 లక్షలువిలువైనఈఉచితసేవలను వినియోగించుకున్నారని తెలిపారు. నాడు–నేడు పథకం రెండవ దశ క్రింద జిల్లాలో ఎంపిక చేసిన 882 పాఠశాలల్లో 333 కోట్ల నిధులతో అదనపు తరగతి గదులు, విద్యా వసతుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 8 కోట్ల 51 లక్షలు యంపిలాడ్స్ నిధులతో 119 అభివృద్ధి పనులు, 2 కోట్ల 26 లక్షలు సిఎస్ఆర్ నిధులతో 31 సామాజిక పనులు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద గుర్తించిన 2,650 ప్రజావసర పనులను 108 కోట్ల నిధులతో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా సాధించిన ఘనతలను వివరిస్తూ, ప్రసిద్ధ చేనేత కళా ఉత్పత్తి ఉప్పాడ జాంధాని చీర 2023 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన వన్ డిస్ట్రిక్, వన్ ప్రోడక్ట్ జాతీయ అవార్డుని అందుకోవడం జిల్లా ప్రజలకు గర్వకారణమన్నారు. రెడ్ క్రాస్ సహాయనిధి సేకరణలో మన జిల్లా రాష్ట్రంలో ప్రధమ స్థానంలోను, సైనిక సంక్షేమ నిధి సేకరణలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం జరిగిందన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం క్రింద కాకినాడ నగరం దేశంలో రెండవ స్థానంలో అందుకుందని తెలిపారు. 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులు 91 మందికి జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా,ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ చేతులు మీదుగా ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. సంకురాత్రి చంద్రశేఖర్, ఇన్చార్జి డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జె.సీతారామరావు, ఆర్జేడీ, డీఈవో జీ.నాగమణి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. య్రక్రమానికి వ్యాఖ్యాతగాయం.కృష్ణమూర్తి వ్యవహరించారు.

## ఉపకులపతి చేతుల మీదుగా సెంట్రలైజ్డ్ మెస్ బ్లాక్ ప్రారంభం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలోని బాలికల వసతి గృహాల సముదాయం వద్ద నిర్మించిన సెంట్రలైజ్డ్ మెస్ బ్లాక్ (గౌతమి మెస్‌బ్లాక్)నుశుక్రవారంఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాద రాజు ప్రారంభించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణ ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థులకు అత్యున్నత మౌలిక మరియు వసతి సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్యాంపస్‌లో రూ.4.20 కోట్ల వ్యయంతో సెంట్రలైజ్డ్ మెస్ బ్లాక్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ మెస్‌లో సుమారుగా 600 నుండి 800 వరకు ఒకేసారి భోజనం చేసేందుకుగాను అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థినులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనందించడం ద్వారా వారు ఉత్తమ ప్రతిభకనబర్చిమెరుగైనఉపాధి అవకాశాలను సాధించేందుకు వీలు కలుగుతుదన్నారు. అనుకున్న సమయానికి సెంట్రలైజ్డ్ మెస్ భవన నిర్మాణాన్ని పూర్తి చేసినచీఫ్‌ఇంజనీర్‌ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, డిఇఇ జి.మోహన్‌ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులను మరియు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ. డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, ఇంజనీరింగ్ అధికారులు, టీచింగ్ &నాన్ టీచింగ్ సిబ్బంది, హాస్టల్ అధికారులు,వార్డున్‌లు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వమే



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :**రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి–జనసేన ఉమ్మడి ప్రభుత్వమే అధికారం చేపడుతుందని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బండారు సత్యనందరావు తనయుడు సంజీవ్ అన్నారు. శుక్రవారం మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజ (గబ్బర్ సింగ్) నివాసంలో ఆత్రేయపురం మండలంలోని క్లస్టర్ 1 పరిధిలోని బూత్ ఇన్చార్జి లకు కేఎస్ఎస్ పోలింగ్ మేనేజ్మెంట్‌పై శిక్షణతరగతులునిర్వహించారు. కార్యక్రమంలో పరిశీలకుడు ప్రభాకర్ చౌదరి, టిడిపి నాయకులు ముళ్ళపూడి భాస్కరరావు, ముత్యాల బాబ్జి, తోటకూర సుబ్బరాజు, మెర్ల రాము, జుజ్జారపు శ్రీహరి,కేఎస్ఎస్‌లు,బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి విశాఖపట్టణంకు చెందిన నామాల నాగేశ్వరరావు, సుజాత దంపతులు రూ.50 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## చెరువు పనుల్లో నాణ్యతకు తిలోదకాలు

**– పనుల నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ కరువు**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురంలో చేపట్టిన చెరువు అభివృద్ధి పనుల్లో నాణ్యతకు నీళ్లు వదిలి పనులు నిర్వహిస్తున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. రుడా రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి కోటి 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడంతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న చెరువును వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. అయితే ఆ ప్రకారం పనులు నిర్వహించకుండా ఇష్టానుసారంగా నాసిరకం పనులు చేస్తున్నా, చేసిన సిమెంట్ పనులకు వాటర్ క్యూరింగ్ చేయకుండా చేస్తున్నా..ఏ అధికారి ఆ పనుల వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న ఆక్రమణ తొలగించడంలో కూడా అధికారులు అలసత్వం ప్రదర్శించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గి ఆక్రమణదారులను అక్కడ నుంచి తరలించకుండా తూతూ మంత్రంగా పనులు చేపట్టడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు మండల కేంద్రం ఆత్రేయపురంలో చేపట్టిన చెరువు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు నిర్వహించడంతో పాటు, ఎటువంటి రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గకుండా ఆక్రమణలు తొలగించి పార్కును సుందరవణంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యం కోసం అనేకమంది ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా 26 జనవరి 1950 సంవత్సరంలో భారత రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమల్లోకి రావడం జరిగిందని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అందేవిధంగా బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు ప్రభుత్వాలు ఏర్పాటుచేసి అమలు చేస్తున్నాయని, అదేవిధంగా గిరిజనులకు ప్రత్యేకంగా కొన్ని హక్కులు రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ఉద్యోగాలకు రిజర్వేషన్లు, అదేవిధంగా రాజకీయ పదవులకు రిజర్వేషన్లు పొందుపర్చడం జరిగిందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా పౌరులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి మడకం సావిత్రి, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ నాతి బుజ్జి, ఎంపీపీ కుండా అన్నపూర్ణ; తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ డి.వి.ఎన్. అనిల్ కుమార్; పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై బి.వై.కిరణ్ కుమార్; సబ్ స్టేషన్ వద్ద ఏఈ బాపిరాజు; ఆయా సచివాలయాలు వద్ద సర్పంచులు, కార్యదర్శులు తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేసి, గణతంత్ర దినోత్సవం. అంటే రాజ్యాం గం అమలులోకి వచ్చి, ప్రజలు తమను తామే పరిపాలించుకొనే సార్వభౌమ సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మన భారతదేశం ఆవిష్కరించబడిన రోజని అన్నారు. దీనికి కృషి చేసిన మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ మరియు రాజ్యాంగ రచనా కమిటీ సభ్యులు, రాజ్యాంగాన్ని ఆమోదించిన 287 మంది పెద్దలనీ, వారందరికీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

అనంతరం ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న ఎంపీడీఓ నాతి బుజ్జి ని ఎంపీపీ కుండా అన్నపూర్ణ లక్ష్మణరావు, ఏఓ సురేందర్ రెడ్డి, ఎంఈఓ వరప్రసాదరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,ఆత్రేయపురం సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## టౌన్‌హాల్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ



కాకినాడ, మేజర్ న్యూస్ : విద్యలో ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా పరోక్షంగా సమాజాభివృద్ధికి దోహదపడతారని ప్రముఖ పారిశ్రామికవేత్త, దేవి ఫిషరీస్ అధినేత యార్లగడ్డ వీర్రాజు అన్నారు. టౌన్‌హాల్ ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థిని విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు స్కాలర్ షిప్‌ల క్రింద చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం యార్లగడ్డ వీర్రాజు లాంఛనంగా ప్రారంభించారు. సమావేశానికి టౌన్‌హాల్ కమిటీ అధ్యక్షులు నానాజీ అధ్యక్షత వహించగా అతిధులకు కార్యదర్శి పాబోలు చినపున్నయ్య స్వాగతం పలికారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యార్లగడ్డ వీర్రాజు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన టౌన్‌హాల్ కమిటీ ప్రధాన ఆశయం విద్యారంగానికి చేయూతనివ్వడమేనని, విద్య ద్వారా అన్ని రంగాల అభివృద్ధికి పరోక్షంగా దోహదపడుతుందన్నారు. లిటరరీ అసోసియేషన్‌గా పేరుగాంచిన టౌన్‌హాల్ యొక్క ఆశయాలను కమిటీ అంకితభావంతో అమలు చేయడం అభినందనీయమని, అందుకు సభ్యులకు కూడా సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయం అన్నారు. స్కాలర్‌షిప్‌లు స్వీకరించిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడమే కాక తిరిగి టౌన్‌హాల్ చేస్తున్న విద్యారంగ సేవలో భాగస్వామ్యం అవడం అభినందనీయమని వీర్రాజు కొనియాడారు. కార్యదర్శి పాబోలు చినపున్నయ్య మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడమే కాక విద్యారంగానికి చేయూతనివ్వడం వంటి కార్యక్రమాలను సభ్యుల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. చెక్కులను అందుకున్న విద్యార్థిని విద్యార్థులు వాడకట్టు సాయి హర్ష, జె.దివ్యకీర్తన, జి.ఆదిత్యకుమార్, డి.భాగ్యలక్ష్మి, పి.వి.నాగసాయిరాం, ఎం.దివ్యశ్రీ, ఆచంట అనిత, టి.లలిత, కె.అనిల్ కుమార్, నేమాని సాయివెంకట మాధవి, పట్నాల అఖిల్ వినీతసాయిశ్రీ, పాలెపు శ్రీరామాంజనేయులు, వై.రవితేజ, సాలిగ్రామ శ్రావణి రత్నశ్రీ, వానపల్లి శ్రీనివాస్ చిన్నయ్యలు అందుకున్నవారిలో ఉన్నారు.కార్యక్రమంలో టౌన్‌హాల్ కమిటీ అధ్యక్షులు నానాజీ, కార్యదర్శి పాబోలు చినపున్నయ్య, పాలడుగు సుబ్రహ్మణ్యం, సి.ఆర్.జోగారావు, నేమాని రామం, సి.సాయి తేజ, జి.వై.రఘునాథ్, సిహెచ్.ఇంద్రనీల్, బళ్ళ సత్యప్రసాద్, పైడా రాజేంద్ర, జ్యోతుల రాము, పైడా సురేంద్ర, జీకే.శ్రీనివాస్, పి.వీ.ఎస్.ఎన్.పున్నయ్య, డాక్టర్ ఎంవి.రావు, బచ్చు శేఖర్, మంతెన సూర్యనారాయణ రాజు, బి.శివ ప్రసాద్, బి.రవినారాయణ, పెద్దిరెడ్డి సతీష్, సుసర్ల సుబ్రహ్మణ్యం, వెత్సా ఆనంద్‌తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. స్కాలర్‌షిప్‌ల సబ్‌కమిటీ చైర్మన్ నేమాని రామం మాస్టారును ఘనంగా సత్కరించారు.

## లక్ష్య ఇంటర్‌నేషనల్ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** లక్ష్య ఇంటర్ నేషనల్ పాఠశాల నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లెఫ్టినెంట్ కమాండర్ అక్షయ్, గౌరవ అతిథిగా లక్ష్య పాఠశాల డైరెక్టర్ ఎస్. సుగుణా రెడ్డి విచ్చేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్. సుగుణా రెడ్డి, ప్రిన్సిపాల్ వందన బోహ్రా సమక్షంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన లెఫ్టినెంట్ కమాండర్ అక్షయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎస్. సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి మన దేశానికి స్వాతంత్ర్యమును తీసుకురావడం కోసం ఎందరో మహనీయులు కృషి చేశారని, వారి కృషి ఫలితంగానే ఈ రోజు మనం ఇటువంటి స్వేచ్ఛా జీవనాన్ని సాగిస్తున్నామని, కానీ మనకు సంపూర్ణ రాజ్యాంగం లేదని, దానికోసం డా. బి.ఆర్. అంబేద్కర్ ఆద్వర్యంలో ఏడుగురు సభ్యులతో కూడి రాజ్యాంగం వ్రాయబడినదని, ఈ రాజ్యాంగమే జనవరి 26, 1950న దేశం మొత్తం అమలులోకి వచ్చిందని తెలిపారు. ముఖ్య అతిది లెఫ్ట్ నెంట్ కమాండర్ అక్షయ్ మాట్లాడుతూ దేశ ప్రత్యేకతను, దేశ గౌరవాన్ని నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి ఒక్క విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలని, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాన్ని స్మరించుకోవాలని, దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసే కృత్యాలను చేయాలని, భారత రాజ్యాంగాన్ని రూపొందించి, దానిని అమలు పరిచిన రోజే గణతంత్ర దినోత్సవమని ఆమె తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందన బోహ్రా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ రాణి మొదలైన దేశనాయకుల త్యాగాన్ని గుర్చి వివరించారు.

అంతేకాకుండా "నేటి బాలలే భావి భారత పౌరులు" కాబట్టి ప్రతీ ఒక్కరూ బాల్యం నుండే దేశ భక్తిని, చక్కటి క్రమశిక్షణను కలిగి తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు మార్చి ఫాస్ట్ చేసి రకరకాల పిరమిడ్ కృత్యాలను నిర్వహించారు మరియు విద్యార్థులు దేశభక్తి నాయకులు వేషధారణలను ధరించి, చక్కటి ఏకపాత్రాభినయాలను రసవత్తరంగా నిర్వహించారు. పలు దేశభక్తి గేయాలను ఆలపించి, పలురకాల నృత్య ప్రదర్శనలు, నాటికలు మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, అందరి మన్ననలు పొందారు.

## జ్యోతీరావు, సావిత్రీబాయి పూలే దంపతుల కాంస్య విగ్రహాల ఆవిష్కరణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి) వద్ద శుక్రవారం ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే మరియు భారత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే దంపతుల కాంస్య విగ్రహాలను ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ఆవిష్కరించారు. జెఎన్‌టియుకె ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ & గ్రీవెన్సెస్ డైరెక్టర్ ప్రొ.ఎం.స్వరూపారాణి కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ బలహీన వర్గాల దీనజన బాంధవులు, సమసమాజ నిర్మాణ కృషీవలురు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రధాతలు జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే దంపతులు అని పేర్కొన్నారు. పూలే దంపతులు సమాజంలో వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని, వీరి ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. పూలే దంపతుల యొక్క ఆదర్శాలను ప్రతీ ఒక్కరు అవలంభించేలా భావితరాలకు దారి చూపాలన్నారు. పూలే దంపతుల విగ్రహాలను యూనివర్శిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేయడం సంతోషదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు సతీమణి జి.అరుణ ప్రసాదరాజు మరియు కుటుంబ సభ్యులు, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాప్రసాద్‌కు గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ బిఎల్‌వో పురస్కారం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి అల్లవరం మండలం తాడికోన గ్రామ రెవెన్యూ అధికారి యింటి హరి దుర్గా ప్రసాద్ ఉత్తమ బిఎల్‌వో పురస్కారానికి ఎంపిక కాబడి తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఉత్తమ బిఎల్‌వో పురస్కారాన్ని అందుకున్నారని అల్లవరం తహశీల్దార్ ఎన్.ఎస్.ఎస్. ప్రసాద్ తెలిపారు. సదరు పురస్కార విషయమై తహశీల్దార్ వారి కార్యాలయపు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, డీలర్లు హర్షం వ్యక్తం చేశారు.

## సేవా పురస్కారం అందుకున్న ఎంపీడీవో నాతి బుజ్జి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** అభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలలో జిల్లాలో ఆత్రేయపురం మండలం ముందంజలో ఉన్నందున అత్యుత్తమ సేవలకు గానూ ఆత్రేయపురం ఎంపీడీఓ నాతి బుజ్జి, పంచాయతీ రాజ్ డిఈ ఆనందరాజు, ఏఈ వీరభద్రరావు లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు ఉద్యోగులు, ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎంతగానో సహకరించిన శాసనసభ్యులు చిర్లజగ్గిరెడ్డికి, ఇతర ప్రజాప్రతినిధులకు, సహచర అధికారులకు, సిబ్బందికి, నాయకులకు, ప్రజలకు అందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు.



# జాబుల జాతర - పదోన్నతుల సందడి

**- దేవాదాయశాఖలో నూతన ఉత్సాహం**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దేవాదాయశాఖలో నూతన ఉత్సాహం తొంగి చూస్తోంది. నూతనంగా 71 ఇంజనీరింగ్ అధికారులను తీసుకుంటున్నారు. ఇప్పటికే వారికి రాత పరీక్షలు నిర్వహించారు. ఈ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ల కొరత అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో నూతనంగా ఏఈ లను తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి మండలానికి ఒక అసిస్టెంట్ ఇంజనీరును నియమిస్తున్నారు. ఫిబ్రవరి రెండో వారం నాటికి వీరందరూ విధుల్లో చేరే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదే విధంగా స్థపతి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఔట్సోర్సింగ్ విధానంలో మరో పదిమందిని తీసుకునేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. ఇక 10జాయింట్ కమిషనర్ ,26 డిప్యూటీ కమిషనర్, 24 అసిస్టెంట్ కమిషనర్ పోస్టులకు పదోన్నతి రానుంది. ఈ పదోన్నతులు కూడా దాదాపుగా పూర్తికావచ్చాయి. కాకినాడ జిల్లాలో అసిస్టెంట్ కమిషనర్లకు సంబంధించి ఒక కేసు పెండింగ్‌లో ఉండడంతో అది క్లియర్ అయిన వెంటనే మొత్తం పోస్టులు ఒకేసారి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించారు.తద్వారా గ్రేడ్ 3,గ్రేడ్2 ఈఓలకు కూడా పదోన్నతులు రానున్నాయి.

ఘనంగా గణతంత్ర వేడుకలు... శుక్రవారం దేవాదాయ శాఖ కాకినాడ



డివిజన్ కార్యాలయం ధార్మిక భవన్ లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు పతాకవిష్కరణ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాణం, గణతంత్ర వేడుకలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులుగురించి వివరించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులు, కార్యనిర్వాహణాధికారులు, దేవాదాయ శాఖ రెవిన్యూ విభాగంతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈసమావేశానికి ముందు ఆయనను అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన పదోన్నతులు గురించి వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ విజయరాజు మాట్లాడుతూ తనకు జాయింట్ కమిషనర్‌గా పదోన్నతి రానుంది అన్నారు. దాదాపుగా నాలుగేళ్లపాటు డిప్యూటీ కమిషనర్‌గా తనకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే అందరికీ పదోన్నతులు వస్తాయని, అదేవిధంగా పోస్టుల భర్తీ కూడా జరుగుతుందని వెల్లడించారు. ఆలయాలకు సంబంధించి కంట్రిబ్యూషన్, సిజిఎఫ్, ఆడిట్ ఫీజు, అర్చక వెల్ఫేర్ ఫండ్ బకాయిలు వెంటనే చెల్లించాలని సూచించారు. అందరూ కలిసి పనిచేద్దాం. శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తెద్దాం, దాతల ఆశయాలు నెరవేరుద్దాం. ఆలయాలలో భక్తులకు కావలసిన అన్ని వసతులు సమకూర్చి భక్తులనే దేవుడిగా చూద్దాం అంటూ పిలుపునిచ్చారు. తనను సత్కరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో ఈఈ తోట దుర్గేష్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ బాబురావు, జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ పులి నారాయణమూర్తి, కార్యాలయ సూపరిండెంట్లు నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, వడ్డాది సత్తిబాబు, విజయభాస్కర రెడ్డి, తలాటం సూర్యనారాయణ, ఎర్రా వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, వడ్డి శ్రీనివాసరావు, ఎం.మురళి వీరభద్రరావు, సూర్యనారాయణరాజు, అడబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అధ్వాన్నంగా ఆర్టీసీ

**- ప్రయాణీకుల మరియు సిబ్బంది జీవితాలతో ఆటలాడుతున్న సిఎం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వై.సి.పి ప్రభుత్వం వచ్చాక నేడు ఆర్టీసి పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యిందనీ, ప్రయాణీకుల మరియు సిబ్బంది జీవితాలతో ఈ ముఖ్యమంత్రి ఆట్లాడుకుంటున్నారని జనసేన శ్రేణులు మండిపడ్డాయి. రాష్ట్ర గణతంత్రదినోత్సవం నాడు సాయంత్రం జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటిలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యాలయ సముదాయంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ ఆర్టిసి సమస్యలపై గోడపత్రికని విడుదల చేయగా, వాశిరెడ్డి శివ ఆర్టిసి కాంప్లెక్సులో మాట్లాడుతూ పేద ప్రజలు తమతమ గమ్యస్థానాలకు ప్రభుత్వ బస్సులపై ఆధారపడతారనీ, దీనిని ప్రభుత్వాలు వ్యాపారంగా కాకుండా ఒక బాధ్యతగా నిర్వహించేవని అన్నారు. కానీ నేడు ఈ వై.సి.పి ప్రభుత్వం వచ్చాకా నేడు ఆర్టీసి పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యిందనీ, 90శాతం ఉద్యోగస్తులు అనారోగ్య సమస్యలతో బాధింపబడుతున్నారనీ, శెలవులు ఇవ్వకుండా డ్యూటీలను వేసి పీడిస్తోంది ఈ ప్రభుత్వం అని వాపోతున్నారనీ, వీటికి తోడు గతుకుల రోడ్లు, దొక్కు బస్సులు అనీ కొత్త బస్సులు కొనే ఉద్దేశం హెలీకాప్టర్లలో తిరిగే ఈ ముఖ్యమంత్రికి లేదనీ, ప్రయాణీకుల మరియు సిబ్బంది జీవితాలతో ఈ ముఖ్యమంత్రి ఆట్లాడుకుంటున్నారని దీనిని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఆర్టీసీని కాపాడి తిరిగి గాడిలో పెట్టి సిబ్బంది కష్టాలను జనసేన తెలుగుదేశంల ఉమ్మడి ప్రభుత్వం చేపడుతుందని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, జనసేన నాయకులు కంట రవిశంకర్, పచ్చిపాల మధు, షమీర్, కాశ్మీర్ ఖాన్, దారపు సతీష్, ఆకుల శ్రీనివాస్, మనోహర్లాల్ గుప్తా, సతీష్ కుమార్, వాసిరెడ్డి సత్య కుమార్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులుగా యర్రా గణపతిరావు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మండలం కాపు జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులుగా యర్రా గణపతిరావు ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణపతిరావు మాట్లాడుతూ కాపు ఐక్యతకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కాపు జాయింట్ సెక్రటరీ అబ్బిరెడ్డి సురేష్, కె.యస్.యస్. రాష్ట్ర అధికార ప్రతినిధి పత్తి దత్తుడు గన్నవరం మండలం కాపు సంఘ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు పెదపూడి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు నాయకులు చిక్కం ఏసు రాయపరెడ్డి శ్రీనివాసరావు, రాయపరెడ్డి రాము, రాయపరెడ్డి సాయిబాబా, శ్రీనివాసరావు, చోడిశెట్టి సూరిబాబు, యర్రా ఈశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, తిరునాథం శ్రీను, తిరుమనాథం జమ్మి, చిక్కం రాము, రాయపురెడ్డి రాము, ఏరుబండి పండు, గొల్లకోటి నరేష్, యర్రా స్వామినాయుడు, యర్రా వెంకటేశ్వరరావు, సిరంగు వెంకటేశ్వరరావు, బిక్కిన నాగేశ్వరావు, బిక్కిన వెంకటేశ్వరరావు, యర్రా తేజరామ్, సత్తి రాజా, మద్దాల కుసుమ శ్రీకర్ పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- సెడా వైస్ చైర్మెన్ రఘురామ్ నాయుడు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆక్వా సాగు చేస్తూ అనేక కష్టాలు ఎదుర్కొంటున్న ఆక్వా రైతుల సమస్యలు తీర్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధైర్యాన్ని ఇచ్చారని సెడా వైస్ చైర్మన్ వడ్డి రఘురామ నాయుడు స్పష్టం చేశారు. రఘురామ నాయుడు ఆక్వా రైతులకు చేస్తున్న సేవలను గుర్తించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయనకి కాబినెట్ హోదా కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం కోనసీమ ఆక్వా అసోసియేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు తాడేపల్లిగూడెం తరలివెళ్ళి రఘురామ నాయుడు ఇంటి వద్ద ఆయన్ని కలిసి దుశ్శాలువలతో సత్కరించి పూలమాలలతో ముంచెత్తారు.

ఈ సందర్భంగా సెడా వైస్ చైర్మన్ రఘురామ నాయుడు ఆక్వా రైతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల కోసం జగన్ ప్రభుత్వం సీడ్,ఫీడ్ విద్యుత్ ఎక్స్‌పోర్ట్ తదితర సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, విద్యుత్ సబ్సిడీ వల్ల ఆక్వా రైతులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. రాష్ట్ర ఆక్వా అసోసియేషన్ నాయకుడు త్సవటపల్లి నాగభూషణం మాట్లాడుతూ నష్టాల ఊబిలో కూరుకుపోతున్న ఆక్వా రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇన్సూరెన్సు పథకం సాధ్య మైనంత త్వరగా ఆచరణలోకి తీసుకురావాలని కోరారు. రఘురామ నాయుడు ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందని, విద్యుత్ సబ్సిడీపై ఆయన కృషి చేసి ప్రభుత్వంతో చర్చించి రైతులకు మేలు చేసారని అన్నారు. ఫీడ్ కంపెనీలతో మాట్లాడి రేట్లు విషయంపై చర్చించి రైతులకు నాణ్యమైన ధరతో పాటు నాణ్యమైన ఫీడ్ సరఫరాకు కృషి చేశారన్నారు. సీడ్ అండ్ ఎక్స్‌పోర్ట్ రంగాలపై దృష్టి సారించి రైతులకు లాభం చేకూర్చేలా చర్యలు చేపట్టారని, ఆక్వా రంగం అంతా ఆయనకు మద్దతు నివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉంగరాల సత్యనారాయణ, సత్తి శ్రీనివాసరావు, త్సవటపల్లి మణికంఠ, కోటికలపూడి శివ, నంద్యాల చంటి, గోకరకొండ శివ, త్సవటపల్లి పార్థసారథి, నంద్యాల వెంకటేశ్వరావు, గుత్తుల శ్రీనివాస్, కోటిపల్లి ధర్మరాజు, కాయల బలరాం, గుత్తుల ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ కలెక్టరేట్ వద్దకు "ధర్నాస్థలి" మార్చాలి



**- రాజ్యాంగబద్ధంగా సామాన్య నిరసనలకు స్థానం ఇవ్వాలి.. కలెక్టర్, ఎస్పీ స్పందించాలి**

**- జాతీయజెండాతో సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు నిరాహారదీక్ష**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా కేంద్రంలోని ఉప్పుటేరు ధర్నాస్థలిని కలెక్టరేట్ వద్దకు మార్పు చేసే చర్యలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించి ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. ఈమేరకు అంబేద్కర్ సెంటర్ ఉప్పుటేరు పార్కు వద్ద జాతీయ జెండాతో నిరాహారదీక్ష చేపట్టారు. ధర్నాస్థలిపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించే వరకు తన దీక్ష కొనసాగుతుందని పేర్కొన్నారు. రాత్రి వేళలో ఇక్కడ దీక్ష కొనసాగించడం అభద్రతకు పరాకాష్టగా వున్న విషయం ఇంటెలిజెన్స్ వర్గాలు గ్రహించి ముఖ్యమంత్రికి తెలియజేయాలన్నారు. రక్షణ కరువైన ధర్నాచౌక్ వద్ద దీక్ష చేయడం ఎంత ప్రమాదకరమో తెలిసిన సామాన్యుడు సామాజిక వెతలపై ముందుకు రావడానికి సాహసం చేయలేక పోతున్నారన్నారు. కలెక్టరేట్ వద్దకు వెళితే కేసులు దాఖలు చేసి కోర్టులకు ఈడుస్తున్న దుస్థితి ఎదుర్కోవాల్సిన అగత్యం తీసుకువచ్చా రన్నారు. దొమ్మీగా వెళ్ళే సాహసం సామాన్యుడు చేయలేడన్నారు. కలెక్టరేట్ వద్ద పాతిక మందికి మించకుండా ధర్నాస్థలి కొనసాగించే వెసులుబాటు సామాన్యులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ రెండేళ్ల క్రిందట సమగ్ర సమాచారం లేకుండా.. అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం చేయకుండా అప్పటి ఆర్‌డివో ధృతరాష్ట్ర చందంగా సమావేశ సంతకాలు ప్రోది చేసి 2022 జనవరి లో కలెక్టరేట్ నుండి ధర్నా స్థలిని దూరం చేశారని పేర్కొన్నారు. ఉప్పుటేరు ధర్నాస్థలివద్ద సిసి కెమెరాల నిర్వహణ లేకపోవడం, పోలీస్ అవుట్ పోస్ట్ కొరవడటం, కలెక్టరేట్ సభార్డినేట్ ఉద్యోగిని నియమించక పోవడం, ప్రెస్ షెల్టర్ ఏర్పాటు లేకపోవడం, ధర్నా స్థలి నుండి కలెక్టరేట్‌లోకి వెళ్లి వినతి ఇవ్వడానికి సామాన్యులకు గగనతరం కావడం, జవాబుదారీ లేకపోవడం.. నగరముఖద్వారమైనట్రాఫిక్ రోడ్డు జంక్షన్ లో అవస్థలు పెంచడం, ఇక్కడి తోటగోపాలకృష్ణ మున్సిపల్ పార్కు వినియోగం అభివృద్ధిలేకుండా దుర్వినియోగం చేయడం వంటి పలు అవస్థలు పెరిగాయన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సమావేశమై ధర్నాస్థలి మార్పుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు తన దీక్ష ప్రజాస్వామ్యహితంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ నాగ నరసింహారావు**

**- ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అవార్డులు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వేడుకగా నిర్వహించారు. కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, ఇతర అధికారులు తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ నాగ నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ వంటి ఎంతోమంది త్యాగధనులు ప్రాణాలర్పించారన్నారు. వీరి త్యాగాలకు తోడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ రాజేంద్రప్రసాద్ వంటి మహనీయులు భారతదేశానికి చక్కని రాజ్యాంగాన్ని అందించారన్నారు. అటువంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులకు, ప్రజలకు కమిషనర్ నాగ నరసింహారావు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సమైక్యత, సమగ్రత, పరిరక్షణ కోసం జాతి, కుల, మత, ప్రాంత భావనలు లేకుండా అభివృద్ధికి పునరంకితమవుతామని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన 45 మంది వివిధ విభాగాల సిబ్బంది, సచివాలయ ఉద్యోగులకు కమిషనర్ నాగ నరసింహారావు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎస్ఈ పి. సత్య కుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఎంహెచ్‌ఓ డాక్టర్ పృథ్వీ చరణ్,డిసిపి హరిదాస్, ఏసిపి నాగశాస్త్రులు, ఈఈ మాధవి, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, వివిధ విభాగాధిపతులు, సూపరిండెంట్లు, కార్పొరేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

**- ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఎందరో మహనుభావులు త్యాగం చేసిన ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం రావడం జరిగిందని, స్వాతంత్రం తీసుకువచ్చిన మహనుభావులను గుర్తు చేసుకుంటూ దేశం అభివృద్ధి చెందే విధంగా అందరూ కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పిలుపునిచ్చారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ప్రాజెక్ట్ అధికారి ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే మాట్లాడుతూ మన దేశం కోసం ఎంతో మంది త్యాగమూర్తులు ప్రాణాలర్పించి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా 26 జనవరి 1950 సంవత్సరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమల్లోకి రావడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగం అమలు జరుగుతుందని, అదేవిధంగా బడుగు, బలహీన వర్గాల వారి కోసం రిజర్వేషన్లు రాజ్యాంగం ద్వారా అమలు జరుగుతున్నాయన్నారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ప్రత్యేక హక్కులు ఏర్పాటుచేసి గిరిజనుల అభివృద్ధి కొరకు ఐటీడీఏలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తద్వారా మారుమూల గ్రామాలకు రహదారులు, వైద్య సేవలు, త్రాగునీరు, విద్య, అదేవిధంగా సెల్‌ఫోన్ నెట్‌వర్క్ సేవలు అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి పనులు గురించి ప్రాజెక్ట్ అధికారి వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ ప్రాంతంలోని పౌరులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.అబూ సలాం, ఐటీడీఏ పరిపాలనాధికారి డి.యన్.వి.రమణ, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్, పి.హెచ్.ఓ. చిట్టిబాబు, పి.ఏ.ఓ. రాంబాబు, సిడిపిఓ సంధ్యారాణి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, నాగరాజు, ఎస్ఓ టి.మార్తమ్మ, గిరిజన సంక్షేమశాఖ సూపరింటెండెంట్లు బి.కిషోర్, రమణ, డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ యం.చిన్ని బాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అధికారులకు గణతంత్ర పురస్కారాలు ..**గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రంపచోడవరం ఐటీడీఏ ఏపీవో జనరల్ సి.హెచ్. శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులు మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. అలాగే రంపచోడవరం మొబైల్ మెజిస్ట్రేట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజ్, రంపచోడవరం ఏడిఎం అండ్ హెచ్ఓ జి.ప్రకాశం, ఏటిడబ్ల్యూఓ రామతులసి, ఎంపిహెచ్‌ఓ పీటర్, రంపచోడవరం ఐటీడీఏ వాహన డ్రైవర్ వెంకన్న దొర ఉత్తమ అవార్డు పురస్కారాలు అందుకున్నారు.

## జన ఔషధి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**- ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** కొమరగిరిపట్నం మెట్ల రామమూర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద జన ఔషధి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అల్లవరం మండల పరిషత్ అధ్యక్షులు యిళ్ళ శేషగిరిరావు కోరారు. శుక్రవారం సహకార సంఘం అధ్యక్షులు గుర్రం వీర వెంకట సత్యనారాయణ (బాబులు) అధ్యక్ష తన జరిగిన జన ఔషధి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి యిళ్ళ శేషగిరిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటి సారిగా జన ఔషధి కేంద్రాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు 50% నుండి 90% రాయితీపై అన్నిరకాల జనరిక్ మందులు ప్రజలకు అందుబాటులో అందించుట జరుగుతుందని తెలియజేశారు. సహకార సంఘం అధ్యక్షులు బాబులు మాట్లాడుతూ 1918 నుంచి రైతులకు అందుబాటులో ఈనాటివరకు రైతులు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలాగా సంఘం ఉందని అలాగే ఈనాడు జన ఔషధి కేంద్రం ద్వారా ప్రజలకు తక్కువ ధరలకే జన ఔషధి మందులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో కొమ్మూరి సత్తిబాబు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి మహేష్, గ్రామ సర్పంచ్ రాపాక విజయలక్ష్మి, ఉప సర్పంచ్ గుర్రం శ్రీను, డైరెక్టర్ పులుసుగంటి గంగాధర్, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, కొమరగిరిపట్నం-1 సొసైటి చైర్మన్ అల్లూరి సురేష్, బొంతు సత్యనారాయణ, ఆకుల పురుషోత్తం, గుర్రం కొండలరావు, నంద్యాల సత్యనారాయణ, పిండి వెంకటేశ్వరరావు, నామన బాల భాస్కరరావు (సిద్దాంతి) దేవస్థానం చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేవరపల్లిలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద యం.రామకృష్ణ, ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జండా ఆవిష్కరణ చేసారు. స్థానిక శ్రీ చైతన్య స్కూల్ నందు మండల విద్యాశాఖ అధికారులు తిరుమల దాసు, అప్పారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యం.శ్రీనివాస్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశు, మండల సర్వేయర్ వి.కృష్ణకుమార్, జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్. మధు, ఆఫీస్ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ రెవిన్యూ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీహరిరావుకు ప్రతిభా పురస్కారం



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** ఉద్యోగుల ఉత్తమ సేవలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే ప్రతిభా పురస్కారం దేవరపల్లి ఎస్ఐ కె. శ్రీహరి రావుకు శుక్రవారం రాజమహేంద్రవరంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# సర్పవరం వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సర్పవరం గ్రామంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. అంతర్జాతీయ వాకర్స్ సంఘానికి అధ్యక్షురాలిగా ఎన్నికైన ఎం. ప్రభావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని అన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారధ్యంలో రూపొందిన రాజ్యాంగం కూడా అతిపెద్దదని అన్నారు. ఎంతోమంది దేశ భక్తుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం లభించింది అని అన్నారు. దేశ ప్రజలంతా ఐకమత్యంతో, రాజ్యాంగబద్ధంగా నడవాలని అప్పుడే దేశం మరింత పురోగతి సాధిస్తుందని ప్రభావతి తెలిపారు. క్లబ్ అధ్యక్షులు పంపన వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బండి శ్రీనివాసరావు, డాక్టర్ ఎం.సత్తిబాబు, గాలి భాస్కరరావు, పప్పు రామచంద్రరావు, ముమ్మిడి సత్యనారాయణ, శివరామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎంపీడీవోగా కృష్ణమోహన్



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అల్లవరం ఎంపీడీవో బి.ఎస్.ఎస్.ఎస్. కృష్ణమోహన్‌కు ఉత్తమ ఎంపీడీవోగా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా చేతుల మీదుగా కృష్ణమోహన్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, మంత్రి విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ తదితరులు ఆయనను అభినందించారు.

# రాజ్యాంగ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి



– కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగం సమ సమాజానికి దిక్సూచిగా నిలిచి, స్వేచ్ఛ,బావ ప్రకటన, సమాన హోదా, సమాన అవకాశాలు, సమైక్యత భావన, సోదర భావన కల్పిస్తోందని, అందరూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. శుక్రవారంస్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణం నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. తొలుతగాబాలయోగి క్రీడా ప్రాంగణం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిజెండా గౌరవ వందనాన్ని స్వీకరించారు. తొలుతగా పోలీస్, ఎన్. సి.సి. క్యాడెట్ల సాంప్రదాయ కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అందరికీ జిల్లా కలెక్టర్ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వేచ్ఛాభారతంలోని ప్రతిపౌరునికి స్వేచ్ఛా యుతమైన జీవనాన్నివ్వాలన్నఉద్దేశ్యంతోరాజ్యాంగరచన జరిగిందన్నారు. స్వాతంత్ర్య సముపార్జన అనంతరం మనదేశానికి పటిష్టమైన రాజ్యాంగంఉండాలనిసంకల్పంతోరాజ్యాంగముసాయిదాను రూపొందిం



చటానికి రాజ్యాంగ సభ ఒక కమిటీని నియమించిందన్నారు. ఎందరో మేధావులు సభ్యులుగా వున్న ఈ కమిటీకి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను అధ్యక్షులుగా నియమించారన్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, వాటిలో మనదేశానికి అనుకూలమైన అంశాలను భారత ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, స్వేచ్ఛా,హక్కులు, మౌళిక సదుపాయాలు తదితరాలను దృష్టిలో ఉంచుకుని భారత రాజ్యాంగ రచనకు రూపకల్పన చేసిరాజ్యాంగముసాయిదాను రూపొందించార న్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారన్నా రు. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమంపై ప్రగతి సందేశాన్ని వివరిస్తూ కోనసీమ జిల్లాను వ్యవసాయపరంగా ప్రగతిపథంలో నిలిపేందుకు, పంట డ్రైనేజీ కాలువలలో పూడిక తీత పనులు వేగవంతం చేసి రైతులకు సాగునీరు, అందించడంతోపాటుగా మురుగునీరు దిగువకు సవ్యంగా పారేలా రైతు సంక్షేమమాన్ని దృష్టిలో ఉంచుకొని అవిరళకృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 9 ప్రభుత్వ శాఖలకు సంబంధించి శకటాలను ప్రదర్శించగా శకటాల ప్రదర్శనలో ప్రధమ బహుమతి డిఆర్‌డిఏ కు, ద్వితీయ బహుమతి జిల్లా నీటి యాజమాన్య సంస్థకు, తృతీయ బహుమతి వ్యవసాయ, ఉద్యానశాఖలకు, నాలుగో బహుమతి గృహ నిర్మాణ సంస్థకు దక్కాయన్నారు. పేరెడ్ కమాండర్ ఎం.నరసింహ మూర్తిని ఈసందర్భంగా సత్కరించారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 378 మందికి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహుకరించామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్, స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ, ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్, హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలమునికుమారి, వర్ఫ్ బోర్డ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్, జిల్లా అడ్మిన్ ఎస్పీ ఎస్.ఖాదర్ భాషా, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవోలు జి.కేశవర్ధన్ రెడ్డి , ఎం.ముక్కంటి, కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్‌కు అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అల్లవరం ఎంట్రికోన సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ కు పంచాయతీ రాజ్ శాఖలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా జిల్లా కలక్టర్ ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందించి అభినందనలు తెలిపారు. సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్‌కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రాష్ట్ర మంత్రి పీనిపే విశ్వరూప్, ఎంపి చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్, పలువురు ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# ప్రతిభకు పట్టాభిషేకం

– పోలీస్ శాఖలో నిజాయితీ గల ఆఫీసర్‌గా పేరు



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ప్రతిభకు పట్టాభిషేకం, గతంలో వరరామచం ద్రాపురంలో 2022 గోదావరి వరదల స మ యం లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ నీట మునిగిన గ్రామాల్లోకి వెళ్లి ఆహారం అందించి మైదాన ప్రాంతాలకు వరద బాధితులను పరామర్శించడంలో ఎంతో చాకచక్యంగా వ్యవరించారు. నిద్రాహారాలు కూడా పట్టించుకోకుండా..! సొంత విషయాలు కూడా పట్టించుకోకుండా శబరి, గోదావరి సంగమంలో వరద బాధితులకు అండగా నిలిచిన విషయం తెల్సిందే ఈ రోజు గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఎస్సై గోపాలకృష్ణ, (ప్రస్తుతం కాకినాడ ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్నారు సి.ఐ.గా ప్రమోషన్ రావడంతో వరరామచంద్రాపురం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లాఆర్డర్ మెయిన్స్ చేయడంలో తిరుగులేని ఆఫీసర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు.ఏజెన్సీలో దొంగతనాలు అరికట్టేందుకు వరరామచంద్రాపురం,రేఖపల్లి, తదితర ప్రాంతాల్లో మొట్టమొదటి సారిగా సి.సి.కెమెరాలు ఏర్పాటుచేసి, పోలీస్ శాఖలో, ఏజెన్సీ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.ఇక్కడ అంటే (వరరామచంద్రాపురం)విధులు సక్రమంగా నిర్వహిస్తే ప్రమోషన్ పక్కా..గతంలో కూడా చాలామంది ప్రమోషన్ పొంది ఉన్నారు.ఆ సెంటిమెంట్ మళ్లీ రీఫిట్ ఔతొంది.

## అబ్దుల్ కలాం స్కూల్ ఓ అద్భుతమైన దేవాలయం

- ఘనంగా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు
- స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు
- అలరించిన విద్యార్థుల నృత్యాలు



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఎవరూ ఊహించి ఉండరు కనీవినీ ఎరుగని రీతిలో, భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అబ్దుల్ కలాం స్కూల్ ఆవరణలో భారత జాతీయ పతాకాన్ని స్కూల్ ప్రిన్సి పాల్ మాదిరెడ్డి. రామలక్ష్మి, ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ యం.డి.సాదత్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ, భగత్ సింగ్,సర్దార్‌వల్లభాయ్‌పటేల్,అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్,మొదలగు స్వాతంత్ర్యం సమరయోధులు ద్వారా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారత దేశానికి స్వంత రాజ్యాంగం లేదు తర్వాత డా.బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటుచేసి, భారత రాజ్యాంగం ఏర్పాటు చేశారు.అది 26 జనవరి 1950లో అమల్లోకి వచ్చిందని ఆయన అన్నారు. మన దేశం బలమైన దేశంగా ముందుకు సాగడం కోసం మనకు ధైర్యం స్ఫూర్తి ఈరోజు ఇస్తుందని భారత రాజ్యాంగం అమలుచేయటంలో ముఖ్య పాత్ర పోషించిన గొప్ప వ్యక్తులను మనంఈరోజు స్మరించు కోవాలని ఆయనఅన్నారు.అనంతరం ఇందిరాగాంధీ,సెంటర్ మరియు రాజీవ్‌గాంధీ, సెంటర్లో స్కూల్ విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి.విద్యార్థులు వేసిన స్వాతంత్ర్యం సమరయోధులు మహాత్మాగాంధీ,నెహ్రూ, భగత్సింగ్,చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు,కట్టబ్రాహ్మణ వేషధారణ, అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్‌టీచర్‌రమ్య, లాహరి, భవాని, తరుణ్,మీన,సావిత్రి మరియు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్నయ్య దొర చేతుల మీదుగా పేదలకు దుప్పట్ల చీరలు పంపిణీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సామర్లకోట భారత మాత సేవ పరిషత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతమాత సేవ పరిషత్ అధ్యక్షులు గోరకపూడి చిన్నయ్య దొర పోలీస్ స్టేషన్ వద్ద గల భారత మాత విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్టేషన్ సెంటర్‌లో గల గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి. నివాళులర్పించారు. అలాగే చక్రవర్తి అపార్ట్మెంట్స్ ఓఫీర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం 50 దుప్పట్లు 50 చీరలు ముఖ్యఅతిథిగా చిన్నయ్య దొర చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం జరిగింది.

## ఉత్తమ సేవా పురష్కారాలు అందచేత



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలంలో సామర్లకోట పట్టణానికి చెందిన ఇద్దరు సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. మెప్మాలో సీఎంఎం గా పనిచేస్తున్న సుజాత, 11వ సచివాలయం లో పనిచేస్తున్న ఏ ఎన్ ఎం ఎస్ దేవకీ కృప లు ఉత్తమ సేవా పురష్కారాలు అందుకున్నాయి. జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల చేతుల మీదుగా వారు పురస్కారం, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా కేంద్రం కాకినాడలో శుక్రవారం జరిగిన జాతీయ గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన క్రమంలో వీరికి పురస్కారాలు అందజేశారు. కాగా అవార్డు గ్రహీతలకు మున్సిపల్ కమిషనర్ జె రామారావు, మెప్మా సిబ్బంది, కౌన్సిలర్ సెపెని సురేష్, సచివాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో తలక్రిందులుగా జెండా ఆవిష్కరణ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల వేదికగా జాతీయ జెండాకు అవమానం కలిగింది. తహసిల్దార్ ఎస్ ఎల్ ఎన్ కుమారి చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ జరగగా జాతీయ పతాకం తలక్రిందులుగా ఆవిష్కరించడంతో అధికారులంతా ముక్కున వేలేసుకున్నారు. జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేసే సమయంలో సిబ్బంది సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో జాతీయ పతాకానికి అవమానం కలిగింది. ఆవిష్కరణ సమయంలో తహసిల్దార్ కుమారి యధా ప్రకారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా అది తలక్రిందులుగా ఉండడాన్ని గమనించి మరలా పతాకాన్ని క్రిందికి దింపి సరిచేసి మరోసారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సిద్ధం చేసిన సిబ్బందిపై తహసిల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా జాతీయ పతాకానికి అవమానం జరిగిన చిత్రాన్ని మీడియా ప్రతినిధులు వారి కెమెరాల్లో బంధించడంతో అధికారులంతా ఖంగుతిన్నారు.

## చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసిన అభిమానులు



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి చిరంజీవికి ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పి.గన్నవరం మూడు రోడ్ల కూడలిలో ఆయన అభిమానులు వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు చిరు సేవా సమి తి అధ్యక్షుడు కందాల చంటి ఆధ్వర్యంలో చిరంజీవి యువత ఈ వేడుకలు ఈ వేడుకలలో జనసేన పార్టీ జిల్లా నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు, రాజోలు తాలూకా చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ, చిరంజీవి అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రభుత్వం గుర్తించి పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చిందన్నారు. ఆయన స్ఫూర్తితో మెగా అభిమానులు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాదనాల జేడి, టిడిపి రాష్ట్ర బీసీ సేల్ ఉపాధ్యక్షుడు మట్టపర్తి రామకృష్ణ, ఎంపీటీసి ఆదిమూలం సూరయ్య కాపు, చిరంజీవి అభిమానులు అన్నాబత్తుల అను బాబు, యల్లమెల్లి చిట్టిబాబు, తాటికాయల వెంకటేష్, ఏడిద సుభాష్, దైవాల రాం బాబు, షేక్ ఖాసిం, కొప్పినీడి సూర్య, గోకర కొండ సత్యనారాయణ, కుప్పాల రాంబాబు, పాలూరి ఫణి, యర్రంశెట్టి రమణ, నల్లా దొర, తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉపకులపతి ప్రొ. జి.వి.ఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ఎన్‌సిసి క్యాడెట్‌ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రసాదరాజు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను నిరంతరం స్మరించుకోవాలని, ప్రతీ భారతీయుడు మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. దేశ పునరుజ్జీవనానికి ఊతమిచ్చే విద్యారంగంలో సాంకేతిక విప్లవాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. రేపటి సుసంపన్న భారతదేశం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఒక విజన్‌తో విజయం సాధిస్తున్నారన్నారు. డిజిటల్ ఇండియా, క్లీన్ & గ్రీన్ ఇండియా, ఉపాధి, ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధితో కూడిన భారతదేశంగా మరల్చడానికి ప్రధానమంత్రి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నాణ్యమైన విద్యను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నారన్నారు. విద్యా కానుక, వసతి దీవెన, విద్యా దీవెన వంటి విద్యా కార్యక్రమాలు ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తున్నారన్నారు.అనంతరం ఉపకులపతి ఆర్మీలో అమరులైన జవానుల కుటుంబ సభ్యులను సత్కరించి మెమెంటోలను బహూకరించి దేశ రక్షణకు జవానులు చేస్తున్న త్యాగాలను కొనియాడారు. వివిధ కళాశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్‌లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆదిత్య డిగ్రీ కళాశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి విచ్చేశారు. ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వింగ్ వాలంటీర్లు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో డాక్టర్ సుగుణా రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణా రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి పౌరుడు దేశభక్తితో మెలగాలని, యువత స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను చదివి వారిని మార్గదర్శకంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందని కృషి, పట్టుదల, క్రమశిక్షణతో విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ జాతీయ జెండా ఎప్పుడు రెపరెపలాడుతూ, ఆరోగ్య భారత్ ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలవాలని అన్నారు. చంద్రయాన్, గగనయాన్ వంటి పరిశోధనలో భారతదేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు ఇనుమడించిందని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో అపారమైన పరిశోధనలు జరిగాయని, అటువంటి గొప్ప పరిశోధకులను తయారుచేసిన ఘనత అధ్యాపకులదేనని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పరిశోధన రంగంలో రాణిస్తున్న అధ్యాపకులు, ఉత్తమ సేవలు అందిస్తున్న అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వాలంటీర్లు సెక్రటరీ డాక్టర్ సుగుణా రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్రీమతి కె.కరుణ, డి బ్యూలా, డాక్టర్ పి .రమేష్, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, నాగ శ్రీకాంత్, కళాశాల క్యాంపస్ ఇన్చార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు,దివాకర్ రావు, వంశి, సురేఖ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి



– ఘనంగా గణతంత్ర వేడుకలు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన భారత రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు వివరించే విధంగా ప్రతివారు కృషి చేయాలని తాసిల్దార్ ఎస్ ఎల్ ఎన్ కుమారి ఎంపీడీవో డి శ్రీ లలిత ఎంపీపీ బొబ్బ రాడా సత్తిబాబు మున్సిపల్ కమిషనర్ జే రామారావు మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, తదితరులు పిలుపునిచ్చారు. సామర్లకోట మండలాల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు మూడు సంవత్సరాల కాలం పాటు ప్రపంచ దేశాలు తిరిగి అత్యంత విలువైన రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా దానిని అమలు చేసిన రోజుగా ఈ గణతంత్ర వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ ఫలాలు ప్రతివారు పొందే విధంగా రాజ్యాంగ విశిష్టతను, రాజ్యాంగం పట్ల మనకున్న హక్కులు, బాధ్యతలను రానున్న తరాలకు వివరించాలన్నారు. సామర్లకోట తహసిల్దార్ కార్యాలయాల్లో తహసిల్దారులు కుమారి, ఎంపీడీవో కార్యాలయాల్లో మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ కార్యాలయాల్లో మున్సిపల్ కమిషనర్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపర్డెంట్ అధికారులు, స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి లతా కుమారి, సీఐ సురేష్ అన్ని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పలు పాఠశాలలో ఉత్తమ విద్యార్థులను అభినందించే కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో చేపట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు ఊబా జాన్మోజెస్, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్పర్సన్ ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ, సామర్లకోట మండల విద్యాశాఖ అధికారులు వై శివరామకృష్ణయ్య పి పుల్లయ్య పలువురు కౌన్సిలర్లు అన్ని కార్యాలయాల అధికారులు సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటా బయటా జగన్ రెడ్డికి వ్యతిరేక పవనాలు

– ఓటమి భయంతో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న జగన్ రెడ్డి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఒక ప్రకటనలో ఇప్పటివరకు కనీసం మీడియా ముందుకు రాని జగన్మోహన్ రెడ్డి కోట్లు ఖర్చు చేసి కొన్ని మీడియా సంస్థల్లో అతనిపై సానుభూతి కోసం ప్రజలకు వద్దు అనుకుంటే వెంటనే ముఖ్యమంత్రి పదవి నుంచి వైదోలుగుతాను అనడం వెనుక ఆంతర్యం అతను ప్రజలను మోసం చేసానని పరోక్షంగా ఒప్పుకున్నట్టే అని తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆరోపించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో పబ్లిక్ సభల్లో సైతం వాడకూడని పదాలు వాడి నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి ప్రస్తుతం రాష్ట్రంలో అతనిపై ఉన్న ప్రజా వ్యతిరేకత చూసి ఓటమి భయంతో ప్రజలను ప్రభుత్వాన్ని పక్కదోవ పట్టించి దోచుకున్న సంపదను కాపాడుకోవడానికే అని నవీన్ అన్నారు. నమ్మిన ప్రజల్ని. తనను నమ్ముకున్న కుటుంబ సభ్యులను కూడా మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల్ని మోసం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, కనీసం ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడులు పెడదామన్న ఆలోచన కూడా లేకుండా చేసి, దోచుకున్న సంపదను ఎలా దక్కించుకోవాలా అనే ఆలోచనలో జగన్మోహన్ రెడ్డి ఉన్నారని విమర్శించారు.

## స్మార్ట్‌సిటీ శకటానికి తృతీయస్థానం



కాకినాడ, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాకినాడ స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన శకటానికి తృతీయస్థానం లభించింది. ఇందుకుగాను స్మార్ట్‌సిటీ ఎండీ, మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావుకు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా గణతంత్ర దినోత్సవ వేదికపై ప్రశంసా పత్రాన్ని, అవార్డును అందజేశారు. స్మార్ట్‌సిటీ ఎస్‌ఈ పి.వెంకట్రావు, ఇతర అధికారులు కార్యక్రమంలో ఉన్నారు.

## సంస్కృతోన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరించిన పూర్వపు విద్యార్థులు



అన్నవరం, మేజర్ న్యూస్ : శ్రీ వీర వేంకటసత్యనారాయణ స్వామి వారి దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు (2001-2002) అయిన పదవ తరగతి అయ్యి 22 సంవత్సరాలు అయిన సందర్భంగా వారు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయుల తో కలిసి వారి అనుభూతులు పూర్వ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పాఠశాల కి పూర్వ విద్యార్థుల తరపున పాఠశాల కార్యకలాపాల నిమిత్తం కంప్యూటర్ అవసరం అని తెలుపగా దానిని పూర్వ విద్యార్థులు గుర్తించి పాఠశాలకి ఈ రోజు 26-1-2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారి సమక్షం లో పాఠశాలకి బహుమతిగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామచంద్రమోహన్ పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో 2001-2002 బ్యాచ్ తరపున డి కుమార్, పి వరప్రసాద్, కే శ్రీకాంత్, పి గంగారమణ, భగవాన్‌ఆర్ వినోద్ కుమారి ఆదిత్య, పి దేవి, అపర్ణ, సరస్వతి వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ జెండాను ఆవిష్కరించి కలెక్టర్ డా.కే.మాధవీలత**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు నడిపించడంలో మనందరం సమన్వయంతో పనిచేస్తూ అడుగులు వేద్దామని కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డా కె. మాధవీలత పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలని అత్యంత ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత సభా ప్రాంగణంకు చేరకున్న కలెక్టరుకు జిల్లా ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

అనంతరం పెరేడ్ కమోండర్ రిజర్వ్ పోలీసు ఇన్సపెక్టర్ యు.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ సాయుధ దళాల బృందాలు ముఖ్య అతిధికి గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా కలెక్టరు డా. మాధవీలత జిల్లా ప్రగతి పై నివేదికను ప్రజల ముందు ఉంచుతూ పెరేడ్ కమాండర్ టి. శ్రీనివాస రావు ఆధ్వర్యం లో జిల్లా ఆర్మడ్ రిజర్వు, సివిల్ మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్ , ఎస్.టి.ఎఫ్ కాంటింజెంట్ , విమెన్ కాంటింజెంట్, హెూం గార్డ్స్ దళాలు గౌరవ వందనాన్ని సమర్పించారు. ప్రజలకు మరింత దగ్గరగా పాలనావ్యవస్థ ఉండే విధంగా రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి. నిర్ణయం తీసుకున్నారని, ఆమేరకు "జగనన్నకు చెబుదాం", "జగనన్ని సురక్ష", "జగనన్న ఆరోగ్య సురక్షా", "అడుదాం ఆంధ్రా" వంటి వినూత్నమైన కార్యక్రమాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందజేయడంలో జిల్లా యంత్రాంగం సమిష్ట కృషితో ముందుకు వెళుతున్నామన్నారు.



ఈ దిశలో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, న్యాయాధికారులు, శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న పోలీస్ యంత్రాంగం, అధికారులు, సిబ్బంది, బ్యాంకర్లు, స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయమన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న సంస్కరణలు దేశానికే ఆదర్శం, వై.ఎస్.ఆర్ రైతు భరోసా- పీయం కిసాన్ కార్యక్రమం క్రింద జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఒక లక్షా 41 వేల మంది రైతు కుటుంబాలకు రూ.189 కోట్ల 36 లక్షల రూపాలయలు సహాయాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. జిల్లాలో హార్టికల్చర్ రంగం అభివృద్ధికి 10 వేల 251 హెక్టార్లలో 3 వేల 700 మంది రైతులకు ఈ యేడాది రూ.13 కోట్ల రూపాయలతో ఉద్యాన వంటల విస్తరణ, అభివృద్ధికి వార్షిక ప్రణాళిక చేపట్టి అమలు చేస్తున్నామన్నారు. వైఎస్సార్ పశునష్ట పరిహార పథకం క్రింద 748 మంది లబ్దిదారులకు రూ.2 కోట్ల 15 లక్షల రూపాయల పరిహారం అందించామన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద మత్స్యకారుల ఆదాయాన్ని రెట్టింపు చేసే క్రమంలో యూనిట్ వివద యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నాము. వై.ఎస్.ఆర్.పింఛను పెన్షన్లు పెంపు చేసి జనవరి 1 నుంచి 3 వేలకు పెంచి 2 లక్షల 48 వేల 702 మందికి వివిధ పింఛన్లుగా రూ.73 కోట్ల 83 లక్షలు అందించామన్నారు.

వైయస్ఆర్ ఆసరా ద్వారా నాలుగు విడతలుగా 33 వేల గ్రామీణ, పట్టణ స్వయం సహాయ సంఘాలకు రూ.1,106 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేకూర్చామన్నారు. వైయస్ఆర్ చేయూత ద్వారా నాలుగు విడతలుగా 93 వేల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈబీసీలకు ఇప్పటి వరకు రూ.610 కోట్ల రూపాయల లబ్దిని అందించామన్నారు.

జగనన్న తోడు క్రింద 8 విడతలుగా 79 వేల 700 మందికి గ్రామీణ, పట్టణ ప్రాంత చిరు వ్యాపారులకు, వీధి విక్రయదారులకు ఇప్పటి వరకు రూ.151 కోట్ల మేర సున్నా వడ్డీ రుణాలు మంజూరు చేసామన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఎంతో విలువైనది

**గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఏటిఓ కాళికృష్ణ, తహశీల్దార్ జితేంద్ర**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పెద్దాపురం సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏటిఓ ఎ.కాళికృష్ణ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏటిఓ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో విలువైనదని, భారత రాజ్యాంగం గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ ఎం.డి.నజీరా బేగం, సిబ్బంది ప్రమోద్, వీరబాబు, అభిషేక్, సురేష్, నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వజ్రపు జితేంద్ర గణతంత్ర దినోత్సవంలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాణ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కాంతారావు, ఆర్.ఐ.వెంకటేష్, సిబ్బంది రమణ, రాజ్యాలక్ష్మి, వెంకటలక్ష్మి, వీఆర్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఠాపురం బీజేపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పిఠాపురం స్థానిక బీజేపీ కార్యాలయం ఆవరణ యందు నిర్వహించారు. ఎంతో వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో... అసెంబ్లీ కన్వీనర్ బుర్ర వరుణ్ కృష్ణంరాజు జెండా ఎగుర వేసి మిఠాయి పంచారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ... స్వాతంత్ర్యం గురించి పాటుపడిన పెద్దలను స్మరించుకుంటూ వారి అడుగుజాడలలో నేటి యువత నడవాలని, దేశ ప్రగతికి అభ్యున్నతికి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చేస్తున్న విశేష కృషికి ప్రపంచానికి భారత్ వెలుగులు ప్రసరిస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో గండి కొండలరావు, వాసంశెట్టి శ్రీనివాస్, పిల్లా ముత్యాలరావు, పసుపులేటి సత్యనారాయణ, పోసిన సత్యనారా యణ, ఎరకం రామ సుబ్బారెడ్డి, బుర్రి మురళీధర్ రావు, దోనే అచ్యుతరామయ్య, అడబాల శ్రీను, నాగం సురేంద్ర, కర్నిడి తాతీలు, సతన సత్యకుమారి, కరణం గంగాభవాని, యడ్ల ప్రభాకర్, ఎలుగు బంటి ఏసుబాబు, కర్రీ రాధాకృష్ణ, దువ్వ గంగాధర్, కడియాల అర్జునరావు, కొమ్మిరెడ్డి భద్ర రావు, బుర్ర వెంకటరమణ, అనుపోజు నూకరాజు, గొల్లపల్లి వీర ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రాజ్యాంగబద్దంగా జీవించాలి - ఒమ్మి రఘురామ్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** భారత దేశంలో ప్రజలందరూ రాజ్యాంగబద్దంగా జీవించాలని ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట వివేకానంద విద్యా సంస్థల్లోను, జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జడ్పీటీసీ ఒమ్మి రఘురామ్, మండల అభివృద్ధి అధికారి వసంతకుమార్‌లు జండా ఆవిష్కరించారు, ముందుగా డా.బీఆర్ అంబేద్కర్‌గారు,గాంధీజీ ఫోటోలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. వివేకానంద విద్యాసంస్థలలో గాంధేజీ విగ్రహానికి, అంబేద్కర్ ఫోటోలకు పులా దండలు వేసి నివాళులు అర్పించారు. రఘురామ్ వివేకానంద విద్యా సంస్థల్లో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ పిల్లలు రాజ్యాంగ విషయాలు తెలుసుకోని చక్కటి ప్రవర్తన అలవరచుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు, మండల విద్యాశాఖాధికారులు, మండల పరిషత్ సిబ్బంది, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు,అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు,రెడ్డి భాను ప్రతాప్,దత్తి శ్రీనివాసు, పడాల అచ్చారావు, పత్తిగుళ్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**– జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆర్డీఓ సీతారామరావు**
**– డిఎస్‌పి.కె.లతాకుమారి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జె.సీతారామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం ఎంతో విలువైనదని ఆయన తెలిపారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు దీనికి ముందుగా పోలీసుల నుండి ఆర్డీఓ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ సిహెచ్.వెంకటలక్ష్మి,డిటిభానుకుమార్,సిబ్బందినారాయణ, దయానందరాజు,సత్తిబాబు,ఆలీషా, ప్రసాద్, సిసి ఆనంద్, రమేష్‌కుమార్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం డిఎస్‌పికార్యాలయంలో డిఎస్‌పి కె.లతా కుమారిజాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు దీనికి ముందుగా పోలీసుల నుండి డిఎస్‌పి గౌరవ వందనం స్వీకరించారు. ఈకార్యక్రమంలో డిఎస్‌పి కార్యాలయ సిసి కృష్ణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్‌పిఓ, ఇరిగేషన్ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం డిఎల్‌పిఓ కార్యాలయంలో శుక్రవారం 75వగణ తంత్రదినోత్సవం పురస్కరించు కుని గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ ఎం.బాలామణిపాల్గొనిజాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ డా.బి.ఆర్.అంబేద్కర్ ఎంతో కష్టపడి భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ సిబ్బందివెంకటేశ్వరరావు,సుబ్బారెడ్డి, సత్యనారాయణమ్మ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఇరిగేషన్ కార్యాలయంలో ఇఇ డి.వి.రామఎగోపాల్ 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సత్యప్రసాద్, సాయిబాబు, ఐసి గంగరాజు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై సురేష్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పెద్దాపురం పోలీస్‌స్టేషన్ నందు ఎస్సై వెలుగుల సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెలుగుల సురేష్ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో విలువైనదని, భారత రాజ్యాంగం గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు తిరుమలరావు, వెంకటరమణ, స్వామి, హెడ్ కానిస్టేబుల్ మూర్తి, పోలీస్ సిబ్బంది భావనార్నాయణ, వరప్రసాద్, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాల ప్రదర్శన



**– జిల్లా ప్రగతిని కళ్లకు కట్టినట్లు చూపిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు**
**– ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వ్యవసాయ, పంచాయితీరాజ్, హౌసింగ్ శకటాలు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో అత్యంత ఘనంగా జిల్లా ప్రగతిని కళ్లకు కట్టినట్లు చూపిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఇందులో భాగంగా వ్యవసాయ రంగ అనుంబధ శాఖలైన ఉద్యాన వన, మత్స్య, వార్కెటింగ్ శాఖలు ఏర్పాటు చేసిన వ్యవసాయశాఖ శకటం ప్రభుత్వ పథకాల యొక్క ప్రయోజనాన్ని లబ్దిదారులకు ఏవిధంగా అందిస్తున్నది వివరంగా చెప్పడం జరిగింది. పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధ్వర్యంలో రూపొందించిన శకటం పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రగతిని తెలియజేసింది. మూడవ శకటంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించాలనే లక్ష్యంతో పెద్దఎత్తున గృహ నిర్మాణ శాఖ ద్వారా లబ్దిదారులకు అందిస్తున్న గృహనిర్మాణాల ప్రగతి పై హౌసింగ్ శాఖ ఏర్పాటు చేసిన శకటం ఆకట్టుకుంది. నాల్గవ శకటంగా పేదరిక నిర్మూలన , మహిళా సాధికారతే లక్ష్యంగా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలైన పెన్షన్, ఆసరా, చేయూత, స్త్రీనిధి ని వివరిస్తూ డిఆర్డిఏ, మెప్మా శాఖలు ఏర్పాటు చేసిన శకటం అత్యంత రమణీయంగా చూపరులను ఆకట్టుకుంది. ఐదవ శకటంగా విద్యాశాఖ జిల్లాలో అమలు చేస్తున్న నాడు - నేడు, పాఠశాలల ఆదునీకీకరణ, మౌలిక సదుపాయాలు, అమ్మఒడి, విద్యా కానుక, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరు ముద్ద పథకాల ప్రగతిని వివరించింది విద్యాశాఖ శకటం. తదుపరి అగ్నిమాపక శాఖ ద్వారా విపత్తు సమయాల్లో నిస్సాయులను ఆదుకోవడం, ఫైర్ యాక్సిడెంట్ సంభవిస్తే ఏవిధంగా మంటలు ఆర్పాలి, గ్యాస్ సిలీండర్ లీక్ అయి మంటలు సంబవిస్తే ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై ప్రయోగాత్మకంగా వేడుగలకు విచ్చేసిన ఆహుతులకు శాఖా పరంగా అమలు చేస్తున్న విదానాన్ని చూపించి ఆకట్టుంది అగ్నిమాపక శాఖ శకటం. ప్రభుత్వ ప్రగతి శకటాలు ప్రదర్శనలో న్యాయనిర్ణేతలు ప్రథమబహుమతి వ్యవసాయశాఖ శకటాన్ని, ద్వితీయ బహుమతి పంచాయితీ రాజ్ శకటాన్ని, తృతీయ బహుమతి హౌసింగ్ శకటాన్ని ఎంపిక చేశారు..

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన కలెక్టరు డా. కే.మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డా కె.మాధవీలత వారికి జాతీయ జెండాను ఆవిష్కరించిన తరువాత పెరేడ్ కమోన్డెంట్ ఆధ్వర్యంలో గౌరవ వందనం అందచేశారు. ప్లాటినం కామెండర్స్‌గా పోలీస్ బృందం పెరేడ్ కామెండర్‌గా పి. సంజీవ్ కుమార్ పరేడ్ కు నాయకత్వం వహించారు. పేరేడ్ కమెండర్‌గా రిజర్వ్వన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు యు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో 1వ కంటింజెంట్ కమెండర్‌గా రిజర్వు ఇన్స్పెక్టరు ఆఫ్ పోలీస్ యం.హరిప్రసాద్, 2వ కంటింజెంట్ కమెండర్‌గా ఆర్ఐ. జి. శ్రీనివాస్, 3వ కంటిం జెంట్ కమెండర్‌గా ఆర్ఐ. కె.సురేష్, 4వ కంటింజెంట్ కమెండర్‌గా ఆర్ఐ. ఎల్.అప్పల రాజు 5వ కంటింజెంట్ కమెండర్‌గా ఆర్ఐ. కే.శివరామ కృష్ణ, 6వ కంటింజెంట్ కమెండర్‌గా ఉమెన్ ఆర్ఐ.. కే. నీలిమా యాదవ్, 7వ కంటింజెంట్ కమెండర్ గా జూనియల్ అండర్ ఆఫీసర్ కుమారి పి. మహిమ, 8వ కంటింజెంట్ కమెండర్ గా జూనియల్ అండర్ ఆఫీసర్ ఎస్ కె. మున్నా, 9వ కంటింజెంట్ కమెండర్‌గా రెడ్ క్రాస్‌కు చెందిన కే. సత్య శివ గౌరి, 10వ కంటింజెంట్ కమెండర్ గా ఫ్యూచర్ కిట్స్ స్కూలుకు చెందిన బి. జాగృతి ప్రియ వ్యవహరించారు. పోలీస్ బ్యాండ్ పార్టీ కమాండర్‌గా మాస్టర్ పి.పి.ప్రసాద్ ఆధ్వర్యంలో బృందాలు జిల్లా కలెక్టర్ కి గౌరవ వందనం అందచేశారు. అనంతరం కలెక్టర్ డా కె.మాధవీలత, జిల్లా ఎస్పీ పి. జగదీష్ వెంట రాగా పెరేడ్ ను పరిశీలన చేశారు. తొలుత సభ వేదికకు చేరుకున్న ఎస్పీ పి.జగదీష్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత ను జాతీయ పతాక ప్రాంతానికి ఎస్పీ తోడ్కొని వెళ్ళడం జరిగింది.

## భారతదేశం, సురక్షితమైన, సామ్యవాద ప్రజాస్వామ్య దేశం



**– ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు**

**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** భారత దేశం సురక్షిత మైన సామ్యవాద ప్రజాస్వామ్య దేశమని ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు,స్పష్టంచేశారు. శుక్రవారం, వరరామచంద్రాపురం మండల కేంద్రంలోని రేఖపల్లిలో ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ ఆవరణలో ఘనంగా గణతంత్రదినోత్సవ వేడుకలు జరిగాయి. సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ ఉండవల్లి గాంధీబాబు, జాతీయ పతాకావిష్కరణ గావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జనవరి 26న రిపబ్లిక్ డే అని పిలువబడే ఈ రోజు భారతదేశ ప్రజలకు చిరస్మరణీయమైన క్షణం. గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం భారతదేశం సురక్షితమైన, సామ్యవాద, సార్వభౌమ, మరియు ప్రజాస్వామ్య దేశమని, ఇదిచాలా ప్రాముఖ్యత కలిగిన రోజు,ఆయన గుర్తుచేశారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం యొక్క చైతన్యాన్ని చూపుతుందని ఆయన అన్నారు. దేశ మహాత్ముల సూచనలు, భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ దేశ స్వాతంత్ర్య నాయకుల మాటలను గుర్తు చేశారు.మేము భారతీయులం,మొదటనుండి, చివర వరకు, దేశం యొక్క జీవనశైలి దాని ప్రజలహృదయాలలో మరియు ఆత్మలో జీవించడం. గొప్ప అనుభూతిని కలిగిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, అధికారులు, సంస్థ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారావుకు ఉత్తమ సబ్ రిజిస్టర్ అవార్డు



అనపర్తి, మేజర్ న్యూస్ : స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో విధులు నిర్వహిస్తూ విశేషమైన సేవలు అందించినందుకు గాను అనపర్తి సబ్ రిజిస్టర్ కె శ్రీ రామకృష్ణ నరసింహారావు ఉత్తమ సబ్ రిజిస్టర్ గా గుర్తింపు లభించింది. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె మాధవి లత చేతుల మీదుగా నరసింహారావు అవార్డు అందుకున్నారు. ఈయన గతంలో మండపేట సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించినప్పుడు కూడా ఉత్తమ సబ్ రిజిస్టర్ అవార్డు అందుకున్నారు. మండపేట నుండి ట్రాన్స్‌ఫర్ పై అనపర్తి సబ్ రిజిస్టర్‌గా చేరి విధులు నిర్వహిస్తు ఉత్తమ సబ్ రిజిస్టర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ సబ్ రిజిస్టర్‌గా అవార్డు పొందడం సంతోషంగా ఉందని, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ అసిస్టెంట్ స్థాయి నుండి సబ్ రిజిస్టర్ స్థాయి వరకు నాలుగు అవార్డులు పొందడం జరిగిందని అన్నారు. ఉద్యోగస్తులు అంటే ప్రజలకు సేవకులని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నిబద్ధతతో, నిస్వార్థంతో వ్యవహరించినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. జిల్లా ఉత్తమ సబ్ రిజిస్టర్ గా అవార్డు తీసుకోవడంతో నా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా రిజిస్టర్, ఇతర సబ్ రిజిస్ట్రర్లు, అనపర్తి సబ్ డి సిబ్బంది, అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యానారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు నరసింహారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సచివాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో సచివాలయాల నందు గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ ఎల్.వి.లక్ష్మీదేవి భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పచ్చిపాల నేరీ కుమారి, వీఆర్వో ఖండవిల్లి బాబూరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణంలో 14వ సచివాలయ పరిధిలో సచివాలయ అడ్మిన్ ఆచంట రవికిరణ్ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వీరవెంకట దుర్గహరిబాబు, కోఆప్షన్ మెంబర్ షేక్ రఫీ, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీలత, డేటా ప్రొసెసింగ్ అసిస్టెంట్ జగదీష్, వీఆర్వో మణికంఠ, ప్లానింగ్ సెక్రటరీ ప్రసాద్, ఎఎన్ఎం ముంతాజ్, మహిళా రక్షణ కార్యదర్శి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిపై ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**– జెండా ఆవిష్కరించిన కార్యనిర్వహణదికారి**

**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రామాలయం దగ్గర గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామచంద్రమోహన్ జండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవం యొక్క ప్రత్యేకతను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, దేవస్థానం అధికారులు,వ్రత పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ అభివృద్ధి పనుల వివరాలు తెలపండి

**–కమీషనర్‌కు కౌన్సిలర్ల అల్టిమేటమ్**
**–చైర్మన్ భర్త తీరుపై తీవ్ర అసంతృప్తి**



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో ప్రస్తుత పాలకవర్గం హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు,ఎమ్ బుక్ రికార్డులతో సహా తెలియపరచాలని లేని పక్షంలో సమాచార హక్కు చట్టం ద్వారా ఉన్నతాధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ కు మెజార్టీ కౌన్సిలర్లు అల్టిమేట్ జారీ చేశారు.ఇందుకు సంబంధించిన వినతి పత్రాన్ని మేనేజర్ రామ్ ప్రసాద్ కు అందజేశారు.14,15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు ఎం బుక్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం తెలియపరచాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.పట్టణ పరిధిలో గల ప్రతి సచివాలయానికి ఇచ్చిన 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పనుల వివరాలు అలాగే స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో చేపట్టిన పనుల వివరాలు,ఒక లక్ష రూపాయల లోపు నిధులతో కౌన్సిల్ ఆమోదం ప్రకారం పనులు చేపట్టిన వారి వివరాలు ఏ ప్రాంతంలో పనులు నిర్వహించారో పనుల వివరాలు తెలియపరచాలని కోరారు. గతంలో ఒక్కొక్క సచివాలయం పరిధిలో 99 వేల రూపాయల వ్యయంతో నిర్వహించిన పాట్ హోల్స్ వివరాలు తెలియపరచాలని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లే అవుట్లపై చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు తెలియపరచాలని సదరు అంశాలను ఈనెల సాధారణ సమావేశం లోపు తెలియపరచాలని లేని పక్షంలో సమాచార హక్కు చట్టం ప్రకారం మున్సిపల్ ఉన్నతాధికారులకు దరఖాస్తు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే చైర్మన్ భర్త గండ్రేటి రాము భార్య అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్యవహరిస్తున్న తీరుపై కూడా ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాకా చైర్మన్ భర్త రాము ఏక పక్షంగా కాంట్రాక్టర్ తో కొమ్మక్కై నగర పంచాయతీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులలో అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు దొరకడంతో సుమారు పదిమంది పైగా మెజార్టీ కౌన్సిలర్లు పనులకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారులను కోరినట్లు తెలుస్తుంది.వినతి పత్రంపై సంతకం చేసిన వారిలో వైస్ చైర్ పర్సన్లు తెడ్లపు అలేఖ్య రాణి,గంధం నాగేశ్వరరావు, కౌన్సిలర్లు మొగలి దుర్గారావు (దొరబాబు),దమ్మాల లక్ష్మి, గొల్లపల్లి అచ్యుతాంబ, బావిశెట్టి జ్ఞానేశ్వరి,మొగలి వెంకట జయలక్ష్మి, కూరాకుల శేఖర్,సింగం నాగేశ్వరరావు ఉన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణకు ఉత్తమ ప్రతిభ అవార్డు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న అల్లు సత్యనారాయణకు ఉత్తమ ప్రతిభ అవార్డు లభించింది. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన పాడేరులో కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా సత్యనారాయణ ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధినిర్వహణలో మండల స్థాయి ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు లభించింది. స్థానిక తాసిల్దార్ వై వి సుబ్రహ్మణ్యం ఆచారి, కార్యాలయ సిబ్బంది ఉత్తమ అవార్డు గ్రహీత డిటి సత్యనారాయణను అభినందించారు. అలానేమండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాడేరు పిఓ అభిషేక్, పోలీస్ అధికారులు ఉన్నారు.

## గణతంత్ర వేడుకలలో పాల్గొన్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జె.సురేంద్ర భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొద్దు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో విలువైనదని, భారత రాజ్యాంగం గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాటికొండ వెంకటలక్ష్మీ పెదకాపు, తృలికి సత్యభాస్కరరావు, విదదాసరి రాజా, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, సిబ్బంది డిఇ ఆదినారాయణ, ఆర్వో వి.చంద్రశేఖరం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, రవి, ప్రసాద్, గాంధి, ఆంజనేయులు, వార్డు సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఛైర్‌పర్సన్, వైస్‌ఛైర్మన్ల చేతుల మీదుగా పురపాలక సంఘంలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఉత్తమ సేవా అవార్డులు అందజేశారు.

## బడదనాంపల్లిలో అంగన్వాడి సహాయకురాలు పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి

**– సిడిపిఓ దేవమణి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని బడదనాం పల్లి అంగన్వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి సహాయకురాలు పోస్ట్ కు ఫిబ్రవరి 10లోగా దరఖాస్తు చేసుకోవాలని రాజవొమ్మంగి సీడీపీఓ దేవమణి తెలిపారు. మహిళ వివాహితై గ్రామానికి చెందిన కోడలై పదవ తరగతి పాసైన ఎస్ టి మహిళ ఈనెల 26 నుండి ఫిబ్రవరి 10లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21 సంవత్సరాలు నిండి ఉండి,కుల ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలు గెజిటెడ్ అధికారి అటా స్టేషన్ చేయించి రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఐదు రూపాయలు స్టాంపు, కవరు ఐసీడీస్ కార్యాలయమునకు ఫిబ్రవరి 10 సాయంత్రం5 గంటలలోగా సమర్పించాలన్నారు. అలానే నిర్దేశించబడిన ప్రదేశంలో మండల రెవెన్యూ అధికారి ధ్రువీకరించిన నివాస ధ్రువపత్రం సమర్పించా లన్నారు. దరఖాస్తు ఫారం కొరకు ఈనెల 26 నుండి ఫిబ్రవరి 10లోగా కార్యాలయం తెలిసి ఉన్న సమయంలో సిడిపివో దేవమణి తెలిపారు.

## వీరవరం గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈరోజు జగ్గంపేట నియోజకవర్గం వీరవరం గ్రామంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంఛార్జి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి వర్యులు మరియు కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం, యువనాయకులు తోట శ్రీరాంజీ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో జనవరి 26, 1950వ సంవత్సరం భారతీయులందరం గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష్‌వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది.అలా.. 1950, జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రమైన రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పేరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ స్కూల్స్ కి చెందిన ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ దేశ భక్తి గీతాలతో పిల్లలు చేసిన నృత్య రీతుల లో శ్రీ గౌతమి ఇంగ్లీషు మీడియ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన "అంతా కలసి మనం ఒకటే" నృత్యగేయ ప్రదర్శనకు మొదటి బహుమతి, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరంకు ద్వితీయ బహుమతి, ఫ్యూచర్ కిట్స్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన "ఉదయించిన విప్లవ జ్యోతి నృత్య ప్రదర్శనకు" తృతీయ బహుమతి పొందారు. సాంస్కృతిక ప్రదర్శనలో ప్రత్యేకార్షణగా లాలా చెరువు మున్సిహైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్య ప్రదర్శన, ట్రిప్స్ ఇంగ్లీషు మీడీయం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ఇన్విలాబ్ జిందాబాద్, షిర్డి సాయి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులతో కలసి కలెక్టరు డా. మాధవీలత,ఎస్పీ జగదీష్ విద్యార్థులతో గ్రూప్ ఫోటోలు దిగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఇంగ్లీషు కామెటేటర్లుగా లెక్చరర్ యం. శ్రీహరి, తెలుగు కామెంటేటర్‌గా టీచరు రమ వ్యవహరిస్తూ కార్యక్రమం ఆద్యాంతం ఆహుతులకు ఆకట్టుకున్నారు.

## గొల్లప్రోలులో ఘనంగా గణతంత్ర వేడుకలు జెండా ఆవిష్కరించిన నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ



గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ : గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ చేతుల మీదగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్ సత్యనారాయణ పలువురు సిబ్బంది కౌన్సిలర్ గండేటి రాము మహాత్మా గాంధీ జిడాక్టర్ బి.ఆర్అంబేద్కర్ చిత్రపటాలకు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పట్టణ పరిధి 8 వార్డు.3వ. సచివాలయం ప్రాంగణంలో సచివాలయం సిబ్బంది ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుక లకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు మొగలి అయ్యారావు చేతుల మీదగా జెండా ఆవిష్కరించారు. అలాగే వివిధకార్యాలయాలలో రెవెన్యూ మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ కార్యాలయాలలో తాసిల్దార్ ఎంపీడీవో జెండావిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ ఎలా ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను అనుసరించి వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని కమిషనర్ సత్యనారాయణ అలవర్చుకోవాలన్నారు.

## ఆదిత్యలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్& ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వివిధ క్యాంపస్‌లో గల వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొని ప్రసంగించారు. వందేమాతరంతో ప్రారంభమైన కార్యక్రమం జెండా వందనం అనంతరం క్యాంపస్ సెక్యూరిటీ సిబ్బంది మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని వారి ఆశయ సాధనకు మన దేశాన్ని ప్రపంచ పటంలో అత్యున్నత స్థానంలో నిలపడమే సరైన నివాళి అని విద్యార్థులు,వక్తల ప్రసంగాలు సాగాయి. ముఖ్య అతిథి డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డెబ్బై ఏళ్లు!. దాదాపు ఒక జీవితం!!. భారత రాజ్యాంగం ఒక జీవితాన్ని చూసింది. ఎన్నో దాడులు తట్టుకుంది. కాలానికి తగ్గట్టుగా అని చెప్పలేం గానీ... ఈ కాలపు మనుషులు తగ్గట్టు మారింది. కాకపోతే ఎన్ని దాడులు జరిగినా ప్రజలకు రక్షణ కవచంలా నిలిచే తన అస్తిత్వాన్ని మాత్రం 74ఏళ్లుగా కాపాడుకుంటూనే వచ్చింది.మన భారతీయులందరూ సగర్వముగా తలయెత్తుకు జీవించేలా మనకు పరిపూర్ణమైన స్వేచ్ఛా,స్వాతంత్రం అందించిన మన దేశనాయకులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ నైసర్గికంగా ఎన్నో అవకాశాలు,ఎన్నో వనరులు,అమోఘమైన మేధాసంపత్తి గల యువత ఉన్నప్పటికీ 75 సంవత్సరాలు నిండిన భారతదేశం భవితవ్యం యువత పైనే ఆధారపడి ఉంది అని అన్నారు. క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశ పురోభివృద్ధికి పాటుపడాలని సోషల్ మీడియా కు బానిస కాకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్. డా.ఆదిరెడ్డి రమేష్, డా.డోలా సంజయ్ ఎస్, డా.కె.రవిశంకర్,డా.డి.సతీష్ కుమార్, ఎస్.టి.వి.ఎస్ కుమార్, డా.సంజయ్ కుమార్, విలాస్ చౌహాన్, సత్యనారాయణ, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధాన కార్యక్రమం జరిగింది, త్రివర్ణ వస్త్రధారణలో త్రివర్ణ పతాకం చేబూని విద్యార్థిని అభివాదం చేయడం ఎంతో ఆకట్టుకుంది. విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. అనంతరం మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## రేషన్ కార్డుల్లో పేర్లు తప్పులు తడక



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన పేదలకు ఉచిత రేషన్ తోపాటు వివిధ సంక్షేమ పథకాలను అమలపరుస్తుంటే మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణ దళిత వాడకు చెందిన గంధం దైవ సహాయం గంధం చిన్న నాగేశ్వరరావు తండ్రీకొడుకుల పేర్లను సంబంధిత శాఖ అధికారులు రేషన్ కార్డులో భార్యాభర్తలుగా నమోదు కావడంతో 73 సంవత్సరాల దైవ సహాయానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అందుతున్న ఎటువంటి సంక్షేమ పథకాలు అలాగే వృద్ధాప్యం పెన్షన్ కు అధికారులు హన్నా అర్హుడుగా ప్రకటించారని గొల్లప్రోలు నగరానికి చెందిన గంధం దైవ సహాయం తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. వివరాల్లోకి వెళితే స్థానిక పాపయ్య సావిడి వీధినందివద్ద దళితవాడకు చెందిన గంధం దైవసహాయంగంధం చిన్న నాగేశ్వరరావ తండ్రి కొడుకులు చిన్న నాగేశ్వరరావు తాను కలాంగుడు కావడంతో తనకు వికలాంగుడు పెన్షన్ కోసం కొంతకాలం క్రితం కాకినాడ జిల్లా కలెక్టర్ కు సోమవారం గ్రీవెన్స్ లో వినతి పత్రం అందివ్వడం కారణంగా దీనిపై1వ.సచివాలయం ఉద్యోగి ఆగ్రహానికి గంధం దైవసహాయం వృద్ధాప్యం పెన్షనుకు దూరమయ్యాడు . జరిగిందో ఏమో గాని ఆన్లైన్లో పౌరసరఫరాల శాఖ జాతీయ ఆహార భద్రత కింద మంజూరు చేసిన రేషన్ కార్డులో తండ్రి కొడుకుల పేర్లకుబదులుగా భార్యాభర్తల గా పేర్లు రేషన్ కార్డు పై నమోదయ్యాయి. దీంతో 73 సంవత్సరాలు వయసు మీద పడిన గంధం దైవ సహాయం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హుడిగా మిగిలిపోయి ప్రభుత్వంసంక్షేమఫలాలుఅందకపోవటంతో దైవ సహాయం కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగా ఫలితంగానే మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం



**– మంత్రి తానేటి వనిత**

దేవరపల్లి, మేజర్ న్యూస్ : ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని విపత్తుల నిర్వహణశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తన స్వగ్రామైన యర్నగూడెంలో తన విద్యను అభ్యసించిన సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భముగా వనిత మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాల పరాయి పాలన భానిస సంకెళ్ళ నుంచి ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల ప్రాణత్యాగాల ఫలితంగా మనదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నామని ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని నిర్మించుకున్నామని, ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండాలని పేర్కొన్నారు. నా సొంత గ్రామంలో నేను చదివిన స్కూల్ నందు గణతంత్ర వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని వనిత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదపూడిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెదపూడి, మేజర్ న్యూస్ :** భారతీయులందరిలో నూ జాతీయతా భావాన్ని నింపేందుకు గణతంత్ర దినోత్సవం వేడుకలు ఎంతగానో దోహదం చేస్తాయని వైకాపా రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ సిటీ ఎన్నికల పరిశీలకులు అద్దంకి ముక్తేశ్వర రావు అన్నారు. పెదపూడి మండలంలో గ్రామ గ్రామనా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పెదపూడి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శుభాష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సాయి బాబు, సంపరలోని ప్రభుత్వ ఆసుపత్రి, పంచాయతీ కార్యాలయం వద్ద వైకాపా రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వర రావు జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా అద్దంకి ముక్తేశ్వర రావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు మన రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకుని రాజ్యాంగ రూపకర్తల బాటలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా వెంకటేశ్వరరావు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పిఠాపురం తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నవి. వెంకటేశ్వరరావు ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా... ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావును జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల సత్కరించారు.

పిఠాపురం తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న వి. వెంకటేశ్వరరావును ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాకినాడ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వెంకటేశ్వరరావు ఉత్తమ ఉద్యోగి అవార్డుతో సత్కరించారు. ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా అవార్డు అందుకోవడం సంతోషంగా వుందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయనను పిఠాపురం తహసీల్దార్ త్రినాధరావు, రెవిన్యూ సిబ్బంది అభినందించారు.

## ఆదిత్య విద్యార్థులకు అంతర్జాతీయస్థాయిలో బహుమతులు

కాకినాడ,మేజర్‌న్యూస్ : పిల్లల్లో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, వేగం, ఖచ్చితత్వం మరియు తార్కికసామర్థ్యాలను మెరుగుపరచడానికి అబాకస్, వేదిక్‌మ్యాథ్స్ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు మంచి స్థానాన్ని పొందేలా చేస్తున్నాయి.ఈ కార్యక్రమాలను ఆదిత్య పాఠశాలలు తమ కో–అకడమిక్‌లో భాగంగా చేర్చుకుని నిష్ణాతులైన ఉపాధ్యాయుల తర్ఫీదుతో అద్భుత ఫలితాలను సాధిస్తున్నారు. ఇటీవల స్మార్ట్‌జీనియస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయస్థాయి అబాకస్, వేదిక్‌మ్యాథ్స్ పోటీలలో ఆదిత్య విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. 2023–24 సంవత్సరానికి గాను నిర్వహించిన ఈ అంతర్జాతీయస్థాయి పోటీలలో వివిధ దేశాలకు చెందిన సుమారు ఇరవై వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆదిత్య స్కూల్స్ నుండి 4000 మంది ఆదిత్య విద్యార్థులు పాల్గొన్నారు. కాగా వారిలో ఎంపికైన 529 మంది విద్యార్థులు ఆదిత్య పాఠశాలలకు చెందిన వారేనని స్మార్ట్ జీనియస్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి తెలియజేశారు. వీరంతా ఫిబ్రవరి 25వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో జరుగబోయే బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్యఅతిథుల చేతులమీదుగా బహుమతులు అందుకోనున్నారు.

స్మార్ట్‌జీనియస్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అంతర్జాతీయస్థాయి అబాకస్, వేదిక్‌మ్యాథ్స్ పోటీలలో 529 మంది విద్యార్థులు ఆదిత్య పాఠశాలలకి చెందిన వారే కావడంపై ఆనందాన్ని ప్రకటిస్తూ ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ ఎన్. శేషారెడ్డి విజేతలకు అభినందనలందజేసారు.ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన ప్రిన్సిపాల్స్‌ను, మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.